జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 26 జూలై 2026 పేజీలు : 8



# వాతావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ

గ్రామాన్ని సంపూర్ణ హరిత గ్రామంగా తిరిగిద్దాలని సంకల్పం తో కార్యక్రమానికి ప్రజల విశేష స్పందన

ప్రకృతిని కాపాడితేనే మనుగడ సాధ్యం అని సందేశంతో వన మహోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా చేపట్టిన:

గ్రామ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొట్రాంగే మేంఘు:

# వాహనాలు, లారీలు రోడ్డు పై పార్కింగ్ చేయకుండా చూడాల్సిన బాధ్యత డాబా యజమానులదే

మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు

థాబాలలో మద్యం సేవించడం, అమ్మడం నిషేధం

ప్రతి థాబాలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఉల్లంఘించిన ఓనర్లపై, నిర్వాహకులపై చర్యలు

థాబా ఓనర్లు, నిర్వాహకులతో సమావేశం






# బీటలు వారిన బంబారా సీసీ రోడ్డు నేడు పగుళ్లు లోతైన చీలికలతో
# ప్రమాద కరదుస్థితి

లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ రహదారి నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రజలు

అధికారులకు ఎన్నో ఫిర్యాదులు చేస్తున్న ప్పటికీ స్పందన కరువు:

తాత్కాలిక మరమ్మతులు కూడా చేయలేకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజల విమర్శ:

ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్న గ్రామస్తులు:

# కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998లో భారీ మార్పులకు బ్రేక్.. పెన్షన్ పెంపుపై కేంద్రం స్పష్టీకరణ

**మంచిర్యాల, 25, జులై (ప్రజాజ్యోతి):** కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998 (సీఎంపీఎస్--1998)లో భారీ మార్పులు, కనీస పెన్షన్ పెంపు, అర్హత నిబంధనల సడలింపు వంటి అంశాలపై నెలకొన్న ఆశలకు కేంద్ర ప్రభుత్వం తాజాగా తెరదించింది. ప్రస్తుతం కోల్ మైన్స్ పెన్షన్ పథకంలో విస్తృత స్థాయి సవరణలు చేపట్టే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పార్లమెంట్‌లో స్పష్టం చేసింది. పార్లమెంట్‌లో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో, కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్‌లో పెన్షన్ పెంపు లేదా ఇతర కీలక మార్పులపై ప్రస్తుతం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్రం తెలిపింది. దీంతో పెన్షన్ పెంపుపై ఆశలు పెట్టుకున్న దేశవ్యాప్తంగా లక్షలాది కోల్ మైన్స్ పెన్షనర్లకు నిరాశ ఎదురైంది. కార్మిక సంఘాలు, పెన్షనర్ల సంఘాలు చాలా కాలంగా కనీస పెన్షన్‌ను గణనీయంగా పెంచాలని, పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ)ను అమలు చేయాలని, పెన్షన్ అర్హత నిబంధనలను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అయితే ఈ డిమాండ్లపై ఇప్పటివరకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోలేదని వెల్లడైంది. ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం, కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్‌లో ఎలాంటి మార్పులు చేసినా వాటి ఆర్థిక ప్రభావం, పెన్షన్ నిధి దీర్ఘకాలిక స్థిరత్వం, భవిష్యత్ ఆర్థిక భారం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సి ఉంటుంది. అందువల్ల ప్రస్తుతం పెద్ద ఎత్తున మార్పులు చేపట్టే పరిస్థితి లేదని తెలిపింది . ఈ ప్రకటనపై కోల్ మైన్స్ పెన్షనర్ల సంఘాలు తీవ్ర నిరాశ వ్యక్తం చేశాయి. ప్రస్తుతం అందుతున్న పెన్షన్ పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయాల దృష్ట్యా సరిపోవడం లేదని, పెన్షనర్ల జీవనం రోజురోజుకూ భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. కనీస పెన్షన్‌ను పెంచడంతో పాటు డీఏ అమలు చేసి, అన్ని పెన్షనర్లకు మెరుగైన సామాజిక భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మరోసారి కోరాయి. మొత్తంగా, కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998లో భారీ మార్పులు లేదా పెన్షన్ పెంపుపై ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేయడంతో పెన్షనర్ల ఆశలు ప్రస్తుతానికి వాయిదా పడినట్లయ్యాయి.

**కోల్ మైన్స్ పెన్షన్ నిధిని బలోపేతం చేయాలి -- కనీస పెన్షన్ 10 వేల కు పెంచాలి**




**సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్**

కోల్ మైన్స్ పెన్షన్ నిధిని బలోపేతం చేయడానికి కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేయాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న కనీస పెన్షన్‌ను 10 వేలకు కు పెంచడంతో పాటు, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కరువు భత్యం (డీఏ) ఆధారంగా పెన్షన్‌ను సవరించి ప్రతి నెల చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దశాబ్దాల పాటు దేశ బొగ్గు పరిశ్రమ అభివృద్ధికి తమ శ్రమను అంకితం చేసిన కోల్ మైన్స్ కార్మికులు పదవీ విరమణ అనంతరం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత పెన్షన్‌తో కుటుంబ పోషణ, వైద్య ఖర్చులు, రోజువారీ అవసరాలు తీర్చుకోవడం చాలా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్ మైన్స్ పెన్షన్ నిధి ఆర్థికంగా మరింత బలోపేతం కావాలంటే కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు బాధ్యతను నిర్వర్తించి అవసరమైన నిధులు సమకూర్చాలని సూచించారు. బొగ్గు పరిశ్రమ అభివృద్ధికి జీవితాంతం సేవలందించిన కార్మికులు పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం గడిపేలా కనీస పెన్షన్‌ను 10 వేల కు పెంచడం, డీఏను అనుసంధానం చేసి ప్రతి నెల చెల్లించే విధానాన్ని అమలు చేయడం అత్యవసరమని ఆళవందార్ వేణు మాధవ్ ప్రభుత్వాన్ని కోరారు.

## జలసిరి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 25 ,( ప్రజాజ్యోతి ).**జల సిరి కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, ఇతర అధికారులతో కలిసి అన్ని జిల్లాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులతో శనివారం సాయంత్రం జలసిరి కార్యక్రమం, విబిజి రామ్ జి పనులు, గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు జలసిరి కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పంటకు పంట కుంట, ప్రతి ఊరికి ఊట కుంట, కానీ నినాదంతో భూగర్భ జలాల సంరక్షణకు చర్యలు ప్రారంభించామని అన్నారు. ప్రతి రైతు తమ పొలాలలో ఫామ్ పాండ్ నిర్మించుకునేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాలన్నారు. రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల సంరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. విబిజి రామ్ జి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులలో దేశంలోనే ముందువరుసలో ఉన్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేద కూలీ లందరికీ పని దినాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఈఈ ఆర్డబ్ల్యూఎస్ సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

**నిర్మల్ జిల్లాప్రతినిధి, జులై 25, ( ప్రజా జ్యోతి ).**సూర్య తేజ ఫేసిలిటీస్ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్టు సూర్య తేజ ఫేసిలిటీస్ మేనేజ్మెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లాలోని తెలంగాణ రెసిడెంటల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ (గర్ల్స్) సోఫినగర్,నిర్మల్ లో సానిటేషన్ పోస్టు 1 కాలీ ఉంది(50 బాత్రూమ్ లు, స్కూల్ ఆవరణలో గడ్డి తీయడం) వంటి పని ఉంటుంది.ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 26 నుండి 29 వరకు తమ బయోడేటాతో దరఖాస్తు చేసుకోవచ్చని నిర్వహకులు తెలిపారు. నిర్మల్ జిల్లా వాసులై ఉండాలని తెలిపారు.చిరునామా సూర్య తేజ ఫేసిలిటీస్ మేనేజ్మెంట్ ఇంటి నెంబర్ 7-1-47,పంజేష గల్లీ,నిర్మల్ ఆఫీసులో సమర్పించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకోసం 7075750751 అనిల్ సంప్రదించాలని తెలిపారు. ఇట్టి ఉద్యోగ ప్రకటనలో సవరణలు లేదా రద్దు పరిచేందుకు సూర్య తేజ ఫేసిలిటీస్ మేనేజ్మెంట్ కి సంపూర్ణ అధికారం ఉంది అని తెలిపారు.




## మంచిర్యాల పట్టణం లో తొలి ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో భక్తుల సందడి

**ప్రత్యేక పూజలు, విష్ణు నామస్మరణతో ఆధ్యాత్మిక శోభ**

**మంచిర్యాల, 25, జులై (ప్రజాజ్యోతి):**ఆషాఢ శుక్ల పక్ష తొలి ఏకాదశి సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని శ్రీ మహావిష్ణువు ఆలయాలతో పాటు వివిధ దేవాలయాల్లో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, విష్ణు సహస్రనామ పారాయణం, తులసీ దళాలతో శ్రీమహావిష్ణువుకు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాలు భక్తి గీతాలు, గోవింద నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. తొలి ఏకాదశి సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు శ్రీహరిని దర్శించుకుని తమ కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సర్వసుభిక్షాలు కలగాలని ప్రార్థించారు. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో ఆలయాలను సందర్శించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీలు తులసీ తీర్థం, ప్రసాదాలను పంపిణీ చేశాయి. హిందూ సంప్రదాయంలో తొలి ఏకాదశికి విశేష ప్రాధాన్యం ఉంది. ఈ రోజు శ్రీమహావిష్ణువును భక్తిశ్రద్ధలతో ఆరాధించడం వల్ల పాపాలు నశించి, ఆధ్యాత్మిక పురోగతి, ఐశ్వర్యం, ఆరోగ్యం, సుఖశాంతులు సిద్ధిస్తాయని పురాణాలు పేర్కొంటున్నాయి. ఉపవాసం, జాగరణ, విష్ణు నామస్మరణ, దానధర్మాలు చేయడం ద్వారా విశేష పుణ్యఫలం లభిస్తుందని పండితులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పరస్పరం “తొలి ఏకాదశి శుభాకాంక్షలు” తెలియజేసుకుంటూ, శ్రీ మహావిష్ణువు అనుగ్రహంతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని, అందరి జీవితాల్లోని చీకట్లు తొలగి ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నిండాలని ఆకాంక్షించారు. మంచిర్యాల పట్టణమంతా ఆధ్యాత్మిక శోభతో అలరారగా, ఆలయాలు భక్తజన సందోహంతో కళకళలాడాయి.

# బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

## ప్రధాని మోడీపై కాంగ్రెస్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బిజెపి

## అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుల పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**జన్నారం,జూలై25(ప్రజాజ్యోతి)** అత్యంత ప్రజాదరణ పొందిన భారత ప్రధాని నరేంద్ర మోడీపై శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ జన్నారం మండల బిజెపి అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో శనివారం రోజున భారీ ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్ ఎస్ యు ఐ మరియు కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల బిజెపి ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ఆదరణ కలిగిన నాయకుడు, భారతదేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతున్న మన దేశ ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ నాయకులు కించపరిచేలా మాట్లాడడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ప్రధాని పదవికి ఉన్న గౌరవాన్ని దిగజార్చేలా కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించడం అహంకారతపూరితమని తీవ్రంగా మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న దేశ అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు ఇటువంటి చౌకబారు విమర్శలకు దిగుతున్నారని విమర్శించారు.

**కాంగ్రెస్ నాయకులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం అనంతరం బిజెపి నాయకులు పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి ప్రధాని వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా



అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల బీజేపీ అధ్యక్షులు మధుసూదన్ రావు, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జగన్,దేవేందర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ కొంతం శంకరయ్య,ఎస్టీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ అజ్మీరా బద్రి నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బెడద గోపాల్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు బోడ తిరుపతి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పిట్ట రాజారావు,సర్పంచ్ లు వాసాల నరేష్, గోపాల్,సామల్ల లక్ష్మిరాజం,ఉప సర్పంచ్ అప్పాల జలపతి,బీజేవైఎం మండల అధ్యక్షులు రమేష్ కందుల,జిల్లా నాయకులు సంతోష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి వేగం మంచిదే! ప్రజల భద్రత ముఖ్యం!



**మంచిర్యాలరూరల్ జూలై 25 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల పట్టణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ డెవలప్ మెంట్ ఫండ్ కింద 72 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్లు, అండర్‌గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ, రహదారుల విస్తరణ, ఆధునికీకరణ వంటి పనులు నగరంలోని పలు ప్రాంతాల్లో శరవేగంగా కొనసాగుతున్నాయి. కానీ అభివృద్ధి పనులు పగటి వేళల్లో ప్రధాన రహదారులపై చేపడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వేలాది మంది విద్యార్థులు ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర ప్రయాణికులు ఈ మార్గాల్లో రాకపోకలు సాగిస్తుండగా,రోడ్ల తవ్వకాలు,ట్రాఫిక్ మళ్లింపులతో గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. కొన్ని చోట్ల ప్ర మాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులను ఎవరూ వ్యతిరేకించడం లేదని, అయితే ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా రద్దీ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో లేదా సెలవు రోజుల్లో పనులు నిర్వహిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని ప్రజలు సూచిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే,మున్సిపల్ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, పనుల సమయాలను పునఃసమీక్షించాలని కోరుతున్నారు.

# సికిల్ సెల్, థలసేమియా బాధితులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలి

**తెలంగాణ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి**



**మంచిర్యాల, 25, జూలై (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని సికిల్ సెల్ అనీమియా, థలసేమియా వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వైద్య సేవలు, ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు, విద్యా రాయితీలు, వికలాంగుల హక్కుల చట్టం కింద కల్పించాల్సిన అన్ని ప్రయోజనాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలంగాణ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సికిల్ సెల్, థలసేమియా వంటి జన్యుపరమైన వ్యాధులతో బాధపడుతున్న కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. వీరికి నిరంతర వైద్య చికిత్స, రక్త మార్పిడి, ఖరీదైన మందులు, ప్రత్యేక పరీక్షలు అవసరమవుతున్నందున ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు . ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సికిల్ సెల్, థలసేమియా బాధితుల సమగ్ర సర్వే నిర్వహించి వారి వివరాలతో ప్రత్యేక డేటాబేస్ రూపొందించాలని, ప్రతి జిల్లాలో నిపుణులతో కూడిన చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన రక్త నిల్వలు, మందులు, పరీక్షలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బాధితులకు వికలాంగుల హక్కుల చట్టం--2016 ప్రకారం అర్హత ఉన్న వారికి వికలాంగుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి, నెలవారీ పెన్షన్, ఉపాధి అవకాశాలు, విద్యలో ప్రత్యేక రిజర్వేషన్లు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉన్నత విద్యలో ప్రోత్సాహకాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేట్ రంగంలోనూ తగిన అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యశ్రీ పరిధిలో అన్ని రకాల చికిత్సలు, రక్త మార్పిడి, బోన్ మారో మార్పిడి వంటి అత్యాధునిక వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించాలని, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ పరీక్షలను విస్తృతంగా చేపట్టాలని పేర్కొన్నారు. వివాహాలకు ముందు సికిల్ సెల్, థలసేమియా స్క్రీనింగ్ పరీక్షలను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ తరాల్లో ఈ వ్యాధుల వ్యాప్తిని తగ్గించవచ్చని తెలిపారు. సికిల్ సెల్, థలసేమియా బాధితుల కుటుంబాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం, జీవనోపాధి పథకాలు, స్వయం ఉపాధి రుణాలు, గృహ నిర్మాణం, బీమా, పోషకాహార సహాయం వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని, ప్రతి జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి బాధితులకు అవసరమైన సేవలు ఒకేచోట అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపత్రాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ), రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ/కమిషనర్, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి, మంచిర్యాల జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) లకు కూడా పంపినట్లు కాసర్ల శ్రీనివాస్ తెలిపారు. నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్‌హెచ్‌ఏ), సికిల్ సెల్ నేషనల్ మిషన్ మార్గదర్శకాలు, వికలాంగుల హక్కుల చట్టం--2016, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత జీవోలను ఆధారంగా తీసుకొని ఈ వినతిపత్రాన్ని సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాలపై సానుకూలంగా స్పందించి సికిల్ సెల్, థలసేమియా బాధితుల జీవితాల్లో భరోసా కల్పించే నిర్ణయాలు తీసుకోవాలని కాసర్ల శ్రీనివాస్ కోరారు.

# లింగట్లలో ఎల్ ని నో పై రైతులకు అవగాహన



**నేరడిగొండ, జూలై 25 (ప్రజాజ్యోతి):** ప్రస్తుత వర్షాకాలంలో పడే ప్రతి వర్షపు బొట్టునూ ఒడిసిపట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణీత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని లింగట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సిడం మల్లేష్ పటేల్, ఉప సర్పంచ్ పవార్ విజయ్ కుమార్ ల అధ్యక్షతన గ్రామ ప్రజలు, రైతులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం వల్ల ఎదురవుతున్న వాతావరణ పరిస్థితులను సమర్థవంతంగా అధిగమించి, పంటలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సుదీర్ఘంగా వివరించారు. ముఖ్యంగా 'జలసిరి' పథకం కింద పొలాల్లో నీటి కుంటలు (ఫార్మ్ పాండ్స్) తవ్వించుకోవడం, బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్లు నిర్మించుకోవడంలోని ప్రాముఖ్యతను రైతులకు తెలియజేశారు. భూగర్భ జలమట్టాన్ని పెంచుకోవడానికి రైతులంతా ఈ నిర్మాణాలను ప్రాధాన్యతగా చేపట్టి నీటిని సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ అఖిల్, వార్డు సభ్యులు సంతోష్, ఆనంద్ రావు, జంగుబాయి, గంగాధర్, సంబు, రమేష్, కరోబార్‌తో పాటు స్థానిక రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాహనాలు, లారీలు రోడ్డు పై పార్కింగ్ చేయకుండా చూడాల్సిన బాధ్యత డాబా యజమానులదే

- మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు
- థాబాలలో మద్యం సేవించడం, అమ్మడం నిషేధం
- ప్రతి ధాబాలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- ఉల్లంఘించిన ఓనర్లపై, నిర్వాహకులపై చర్యలు
- థాబా ఓనర్లు, నిర్వాహకులతో సమావేశం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 25, (ప్రజా జ్యోతి)**వాహనాలు లారీలు రోడ్డుపై పార్కింగ్ చేయకుండా చూ డాల్సిన బాధ్యత డాబా హో టల్ యజమానులదేనని, మద్యం సేవించి వహనాలు నడపడం వల్లే ప్రమాదాలు అధికంగా సంభవిస్తున్నాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారిపై, అంతర్రాష్ట్ర రహదారిపై ఉన్న థాబాల నిర్వాహకులు, ఓనర్లతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ స్థానిక గుడిహత్నూర్ మండల కేం ద్రంలో అరైవ్ అలైవ్ లో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దాబాలలో మద్యం సేవించడం వల్ల, వాహన ప్రమాదాలు సంభ వించి ప్రాణనష్టం పెరుగు తుందని, ప్రమాదాల నివారణకు ఇలాంటి చర్యలు చే పడుతున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై ఉన్న దాబాలలో రోడ్లపై వాహనాలు లారీలు పార్కింగ్ చేయకుండా చర్య లు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గల దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించ కూడదని కఠినంగా తెలియజేశారు. అనగా ముఖ్యంగా ధాబాలలో మద్యం సేవించడం, మద్యం అమ్మకం, గంజాయి, మాదకద్రవ్యాలు లాంటి అసాంఘిక కార్యక లాపాలు నిర్వహించిన వారిపై కేసులు నమోదు చే స్తూ, థాబాలను తాత్కాలి కంగా సీజ్ చేయడం జరుగు తుందని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రతి ఒక్క దాబాలో మంచి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. థాబాకు వచ్చే ప్రతి వాహనం దాబా యొక్క పార్కింగ్ స్థలాలలో మాత్ర మే వేచి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై దాబాలకు వచ్చే వాహా నాలు పార్కింగ్ చేయరాదని తెలియజేశారు. థాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు నేరస్తులు పాల్పడే విష యాలను మాట్లాడిన, ఆయుధాలు కనిపించిన, గంజాయి మాదకద్రవ్యాలు వంటి వాటి సమాచారం ఉన్న పోలీసులకు సమాచారం అందించాలని వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబ డతాయని తెలియజేశారు. నిజాయితీతో పనిచేసి సక్ర మమార్గంలో సంపాదిం చుకోవాలని జిల్లా ఎస్పీ దాబా నిర్వాకులకు సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి జిల్లా వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టె ఐపీఎస్, ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ కె నరేష్ కుమార్, ఎస్ ఐ ఎల్ శ్రీకాంత్, దాబా ఓనర్లు యజమానులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కే టి ఆర్ కే టి ఆర్ పై పెద్దపల్లి ఎం పి గడ్డం వంశీ కృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- మంచిర్యాల పట్టణ మాజీ అధ్యక్షులు గాదె సత్యం
- మంచిర్యాల ఐ.బి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద బి ఆర్ ఎస్ శ్రేణులు నిరసన



**మంచిర్యాల, 25, జూలై (ప్రజాజ్యోతి):** బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్ పై పెద్దపల్లి ఎం పి గడ్డం వంశీ కృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ మంచి ర్యాల పట్టణ మాజీ అధ్యక్షులు గాదె సత్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మంచిర్యాల ఐ.బి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద బి ఆర్ ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మంత్రి కే టి ఆర్ పై పెద్దపల్లి ఎం పి గడ్డం చేసిన వ్యాఖ్యల పై గాదె సత్యం మాట్లాడుతూ, మాజీ మంత్రి కే టి ఆర్ రోజు సందర్భంగా తెలంగాణ సమాజం సంబరాలు చేసుకుంటున్న సంద ర్భంగా పెద్దపల్లి ఎం పి వెటకారంగా మాట్లాడిన మాటలకు నిరసన గా రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ ముందు బి ఆర్ ఎస్ పార్టీ తరపున నిరసన తెలుపుతున్నామని అన్నారు.మాజీ ఎం ఎల్ ఎ నడిపల్లి దివాకర్ రావు రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావుల ఆదేశాను సారం ఎంపి .కి సంస్కారంతో నిరసన తెలుపుతున్నామని అన్నారు.ఎం పి మాట్లాడిన వెటకారపు మాటలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని కోరుతు న్నామని అన్నారు .కే.టి ఆర్ .అప్పటి ఐటి మంత్రిగా ఎన్నో సేవలను చేశారని తెలంగాణా నిఐటీ రంగం లో అగ్ర స్థానం లో నిబెట్టిన విషయాన్ని ఎంపి తెలుసుకోవాలని అన్నారు .23 లక్షల పై చిలుకు యువతకు ఉద్యోగ అవకాశాలు కలిపించి, వారి కుటుంబాలకు ఉపాధి కలిపించిన ఘనత కే. టి ఆర్ దని తెలిపారు . ఎంపి ప్రేస్తేషణ్ లో ఉండి మాట్లాడుతున్నారా ..ఏమిటో ప్రజలకు కూడా అర్థం కావడం లేదని అన్నారు .దేశ వ్యాప్తంగా యువత ఆందోళన లో ఉన్నందున ధర్నాలో పాల్గొని సంఘీ భావం తెలిపారని అన్నారు. ప్రభుత్వాలు వస్తూంటాయి ,పోతుంటాయి అయితే పుట్టిన రోజు సందర్భంగా ఎలాంటి మాటలు సరి కాదని అన్నారు .మీరు కూడా ఎన్నో హామీలు ఇచ్చారని, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు .కే.టి .ఆర్. ప్రభుత్వాన్ని అడుగుతున్న ప్రశ్నలకు సమాదానం చెప్పలేక ఇలా మాటలు అంటున్నారని విమర్శించారు ఈ నిరసనలో నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్యారమూర్ గ్రామంలో సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహణ



**సారంగాపూర్, జూలై 25,**(ప్రజా జ్యోతి) ప్యారమూర్ గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు,ఆసరా పెన్షన్ల సోషల్ ఆడిట్ ప్రక్రియ పూర్తయిన సందర్భంగా, సర్పంచ్ వరలక్ష్మి సాయన్న,అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ ఆడిట్ ఆడిటర్ గ్రామ ప్రజలకు ఆడిట్‌లో గుర్తించిన అంశాలు, పనుల అమలు, నిధుల వినియోగం సూచనలను సభలో పూర్తిగా వివరించారు. గ్రామాభివృద్ధిలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం సోషల్ ఆడిట్ కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాం రెడ్డి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ పోశెట్టి, పంచాయతీ కార్యదర్శి మహేందర్ సింగ్, వార్డు సభ్యులు మాధ దయాకర్, శ్రీరామ్ లక్ష్మణ్, పగడపు లక్ష్మన్, పగడపు ముత్తవ్వ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, కరోబార్ భూషన్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాట విజయమే

- పీ డీ ఎస్ యూ
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- విద్యార్థులపై నమోదైన కే సులు వెంటనే ఎత్తివేయాలి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 25, (ప్రజా జ్యోతి)** దేశాన్ని కుది పేసిన నీట్ పరీక్షా పత్రం లీకేజీ వ్యవ హారానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాట విజయమేనని పిడిఎస్ యు నాయకులు స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఇంటర్ కళాశాల ఆదిత్య లో విద్యార్థులతో పిడి ఎస్ యు అధ్యక్ష కార్యదర్శులు సాయి కుమార్, అశోక్ మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు, విద్యార్థులు చేపట్టిన ఉద్యమాలకుల భించిన విజయంగా పీడీ ఎ స్ యూ (ప్రోగ్రెసివ్ డెమోక్ర టిక్ స్టూడెంట్స్ యూనియన్) ఆదిలాబాద్ జిల్లా కమి టీ నేతలు అభివర్ణించారు. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సిడాం సాయి కుమార్ మాట్లాడుతూ వి ద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం, విద్యా వ్య వస్థలో నెలకొన్న లోపాలపై దేశవ్యాప్తంగా జరిగిన నిర సనలు కేంద్ర ప్రభుత్వాన్ని స్పందించేలా చేశాయని అన్నారు. మంత్రి రాజీ నా మా విద్యార్థుల ఐక్య పోరా టానికి దక్కిన నైతిక విజ యమని పేర్కొన్నారు. అయితే రాజీనామాతో మా త్రమే బాధ్యత ముగిసిపోదని, ఈ వ్యవహారానికి కారణమైన అధికారులు ఇతర బాధ్యులందరిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనల్లో పాల్గొ న్న విద్యార్థులు, విద్యార్థి నాయకులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తివే యాలని, విద్యార్థులపై ప్రతీకార చర్యలను నిలిపివేయాలని ఆయన కోరారు. ఆత్మ హత్య చేసుకున్న విద్యార్థులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరక్షణ, పారదర్శక విద్యా వ్యవస్థ, ప్రభుత్వ విద్య బలోపేతం కోసం పీ డీ ఎస్ యూ తన పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తుం దని సిడం సాయికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొమర అశోక్ కుమార్, రాకేష్, లక్ష్మి, అను రాధ, వి.కే.న్ సునీల్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల నమోదు లక్ష్యసాధనలో రాష్ట్రంలోనే మంచిర్యాలకు ప్రథమ స్థానం

ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసానికి నిదర్శనం

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల, 25, జూలై (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యసాధనలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్యతో కలిసి యు-డైస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో జూలై 25 నాటి విద్యార్థుల నమోదు నివేదికను శనివారం విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 10 శాతం అదనపు విద్యార్థుల నమోదు లక్ష్యంలో మంచిర్యాల జిల్లా 95.72 శాతం సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని కలెక్టర్ వెల్లడించారు. గత విద్యా సంవత్సరంలో జిల్లాలో 43,072 మంది విద్యార్థులు ఉండగా, 2026--27 విద్యా సంవత్సరానికి 47,379 మంది విద్యార్థుల నమోదు లక్ష్యంగా నిర్ణయించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో 45,350 మంది విద్యార్థులు నమోదు కాగా, గత ఏడాదితో పోలిస్తే 2,278 మంది అదనంగా చేరారు. రాష్ట్ర స్థాయిలో రాజన్న సిరిసిల్ల జిల్లా రెండో స్థానంలో, జగిత్యాల జిల్లా మూడో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. జిల్లాలోని 275 ప్రభుత్వ పాఠశాలలు గత సంవత్సరంతో పోలిస్తే 10 శాతానికి పైగా విద్యార్థుల నమోదును సాధించాయని పేర్కొన్నారు. మండలాల వారీగా మందమర్రి, జైపూర్ మండలాలు 100 శాతం లక్ష్యాన్ని చేరుకోగా, హాజీపూర్ 99.91 శాతం, నస్పూర్ 99.76 శాతం, భీమారం 98.24 శాతం, నెన్నెల్ 98 శాతం నమోదు సాధించాయని తెలిపారు. మొత్తం 18 మండలాల్లో 10 మండలాలు 96 నుంచి 100 శాతం వరకు లక్ష్యాన్ని చేరుకున్నాయని వివరించారు. జూలై 23 నాటి యు-డైస్ గణాంకాల ప్రకారం 3,352 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు మారడం ప్రభుత్వ విద్యపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని కలెక్టర్ అన్నారు . ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులతో పాటు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (స్మార్ట్ టీవీలు), ఐసీటీ కంప్యూటర్ ల్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌ల ద్వారా డిజిటల్ విద్య అందిస్తున్నామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 82 పాఠశాలల్లో కంప్యూటర్ బోధకులను నియమించామని, పాఠశాలల మౌలిక వసతులను బలోపేతం చేస్తూ 8 అకాడమిక్ పర్యవేక్షణ బృందాల ద్వారా విద్యా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. బాలికలకు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు రెసిడెన్షియల్ విద్య అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య మాట్లాడుతూ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఉత్తీర్ణులైన విద్యార్థులను తదుపరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేర్పించేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసిన బాలికలను కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. జిల్లా స్థాయిలో తరచూ జూమ్ సమీక్షలు నిర్వహించడం, మండల విద్యాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం, ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు మారే విద్యార్థుల బదిలీలను వేగంగా ఆమోదించడం, అకాడమిక్ పర్యవేక్షణ బృందాల నిరంతర పర్యవేక్షణ వంటి చర్యల వల్లే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందని వివరించారు.

## విద్యార్థులపై లాఠీ చార్జికి నిరసనగా కాంగ్రెస్ శ్రేణుల కొవ్వొత్తుల ప్రదర్శన



**ఖానాపూర్ జిల్లా 25 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో నీట్ పేపర్ లీకేజీ విషయంలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ కి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు ఈ కార్యక్రమంలోపలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల విజయమే కాకుండా దేశ మొత్తం విజయమని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి ఇంటిని ముట్టడించడం తదానంతరం దేశంలో జరిగిన నిరసన కార్యక్రమాల వల్ల కేంద్ర ప్రభుత్వం తలోగ్గి రాజీనామా చేయడం జరిగిందనిఅన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు జంగిలి శంకర్ గౌర్రె గంగాధర్ డిసిసి ఉపాధ్యక్షులు రాజూరా సత్యం జిల్లా నాయకులు అంకం రాజేందర్ దొనకని దయానంద్ ద్యావతి రాజేశ్వర్ మధురే సత్యనారాయణ అశోక్ సచిన్ రాజు శ్రీనివాస్ రాజేందర్ వెంకటప్పయ్య జూని శ్రీహరి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**అత్మహత్య చేసుకున్న వి ద్యార్థుల కుటుంబాలకు కో టి పరిహారం చెల్లించాలి**

**కొవ్వొత్తుల ర్యాలీ లో కంది శ్రీనివాస రెడ్డి డిమాండ్**





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 25, (ప్రజా జ్యోతి)** విద్యార్థులు కాంగ్రెస్ అగ్రనే తల నిరసనలతో కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చిందని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ రాజీనామా చేశార ని ఇది తమందరి విజయ మని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. నీట్ పేపర్ లీక్ పై విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్ద తుగా, దేశ వ్యాప్తంగా జరు గుతున్న ఉద్యమాలకు సంఘీభావంగా శనివారం సా యం త్రం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన కొ వ్వొత్తుల ర్యాలీకి ఆయన హాజరయ్యారు.పట్టణంలోని నేతాజీ చౌక్ వద్ద గల గ్రంథాలయం నుండి అంబేద్కర్ చౌక్ వరకు శాంతియు తంగా ర్యాలీ చేపట్టారు. విద్యార్థుల పై లాఠీ ఛార్జ్ అనంతర మే ఆయన రాజీనామా చేస్తే ఆందోళనలు ఇంత ఉధృతం అయ్యేవికా వన్నారు. ఇప్పటికైనా రాజీనామాతో దిగి వచ్చారని ఇక ఆత్మహ త్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహార్ కులధృవీకరణ పత్రం తహసిల్దార్ ద్వారానే జారీ చేయాలి



**సోనాల, జూలై 25 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండల కేంద్రంలోని ఈరోజు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సోనాల మండల నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్థాపించిన భారతీయ బౌద్ధమసభ (బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా) సంఘంలో పనిచేయడం చాలా సంతోషమని ఆ రోజుల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఎన్నో కష్టాలకు ఓర్చుకొని మనందరికీ రాజ్యాంగం బద్దమైన హక్కులు ఇవ్వడమే కాకుండా ఓటు హక్కును కూడా కల్పించిన ప్రపంచ మేధావి అని 1956లో ఆరు లక్షల మందితో మహారాష్ట్రలోని నాగపూర్ పట్టణంలో బుద్ధిజాన్ని స్వీకరించారని గుర్తు చేశారు. అన్నారు. అదేవిధంగా సోనాల నూతన కమిటీకి ప్రకటించడం జరిగింది. సోనాల మండల బుద్దిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు అమృత్ రావు పాటిల్, ప్రధాన కార్యదర్శి పాముల. సంతోష్ కుమార్, కోశాధికారి ఏరేకార్ యశ్వంత్ రావ్, తో పాటు 18 మంది తో కూడిన కార్య వర్గాన్ని ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు విఠల్ బుక్కే జిల్లా ఉపాధ్యక్షులు జితేందర్ పవర్, కోశాధికారి కాంతా రావు వాగ్మారే మాజీ జిల్లా అధ్యక్షులు దయానంద్ కాంబ్లే బోథ్ నియోజకవర్గ నాయకులు భీంరావు పాటిల్, సోనాల మహార్ సంఘం అధ్యక్షుడు భగత్ శంకర్, కార్యవర్గ సభ్యులు మహేష్ నాగార్జున్, లక్ష్మణ్, మల్లయ్య శ్యామ్ రావు, లక్ష్మణ్, దేవరావు రాజు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ని నో ప్రభావం పై అవగాహన పెంచుకోవాలి



**సోనాల, జులై 25 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండలంలోని పార్డి( కె ) గ్రామంలో ఈరోజు తెలంగాణ జలసిరి ఎల్ ని నో ప్రభావం లో భాగంగా సోనాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు పార్డి కె సర్పంచ్ చౌహాన్ వినోద్ సింగ్ అధ్యక్షతన పార్డి, గొల్లాపూర్ గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ సింగ్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం పంటలపై తాగునీటిపై ప్రభావం పడుతుందని, ప్రతి ఇంటికి ఇంకుడు గుంటతో పాటు, వ్యవసాయ క్షేత్రంలో నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా వర్షాకాల ప్రభావం వల్ల ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్డి గ్రామ పంచాయతీ సర్పంచ్ వినోద్ సింగ్, ఎంపీడీవో రత్నాకర్ రావు, ఏవో దేవా, ఉపాధి హామీ ఏపీఓ శ్యామ్, ఆర్. ఐ సునీత ,ఉప సర్పంచ్ అశోక్, ఏఈఓ ఉమ, గ్రామపంచాయతీ కార్యదర్శి అమానిక, ఎఫ్. ఎ సుందల్ సింగ్, జిపిఓ, అంగన్వాడి, ఆశ వర్కర్లు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సుంకిడిలో గ్రామ మహిళా సంఘ భవనం ప్రారంభించి లబ్ధిదారులకు చెక్కుల పం పిణీ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి





**తలమడుగు, జులై 25 (ప్రజా జ్యోతి)** తలమడుగు మండలం సుం కిడి గ్రామంలో నూతనంగా నిర్మించిన 'గ్రామ మహిళా సంఘ భవనాన్ని' బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్, ఆది లాబాద్ వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ బోరం చు శ్రీకాంత్ రెడ్డి లు శనివా రం ఘనంగా ప్రారంభించా రు. భవన ప్రారంభోత్సవం అనంతరం గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పథకాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి శ్రీ కాంత్ రెడ్డి చెక్కులను అందజేశారు. కుచులా పూర్ గ్రామంలో గ్రామ మహిళా సంఘ భవన నిర్మాణానికి భూ మిపూజ చేశారు. సుంకిడి లో మహిళల భూమి పూజ కూడా చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రకాష్, స్థానిక నాయకులు రాజేశ్వర్ కల్యాణం, వెంకన్న యాదవ్, దేవన్న, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా ప్రధాన నిందితుడు అరెస్ట్

**బ్యాంకుల వద్ద నగదుడ్రా చేసిన వారినే లక్ష్యంగా చేసుకుని స్కూటీలు, కార్ల డిక్కీలు పగులగొట్టి నగదు చోరీ చేస్తున్న అంతరాష్ట్ర ముఠా ప్రధాన నిందితుడు అరెస్ట్**

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో పలు చోరీలకు పాల్పడిన నిందితుడు**

**ముఠాపై ఇప్పటిదాకా 22 కేసులు ఒక సెల్ ఫోన్, రూ.1,80,0 00 నగదు స్వాధీనం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 25, (ప్రజా జ్యోతి)** అంతరాష్ట్ర దొంగల ముఠా ప్రధాన నిందితుడుని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బ్యాం కుల వద్ద నగదు డ్రా చేసిన వారిని లక్ష్యంగా చేసుకొని స్కూటీలు, కార్ల డిక్కీలు ప గలగొట్టి నగదు చోరీ చేస్తు న్న అంతర్రాష్ట్ర మూఠా ప్రధాన నిందితుడునీ అరెస్ట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఆదిలాబాద్ పట్టణంలో గత నెల ఐడీబీఐ బ్యాంక్ నుండి నగదు డ్రా చేసిన వ్య క్తిని వెంబడించి నేతాజీ చౌక్ సమీపంలో పార్క్ చేసిన స్కూటీ డిక్కీ పగులగొట్టి రూ.3 లక్షల నగదును అప హరించిన కేసును జిల్లా పో లీసులు ఛేదించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీ ఎస్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ నిందితుడు శంకర్ తన సహచరులతో కలిసి అంత రాష్ట్ర స్థాయిలో ముఠాగా ఏర్పడి బ్యాంకుల వద్ద నగదు డ్రా చేసిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని చోరీల కు పాల్పడుతున్నట్లు దర్యా ప్తులో వెల్లడైందన్నారు. బ్యాంకుల వద్ద నగదు డ్రా చేసిన వ్యక్తులను రహస్యంగా వెంబడించి, వారు స్కూటీలు లేదా కార్లలో నగదు ఉంచి కొద్దిసేపు వెళ్లిన సమ యంలో స్కూటీ డిక్కీలు లేదా కార్ల అద్దాలు పగుల గొట్టి నగదును అపహరించ దం వీరి నేర పద్ధతిగా గుర్తిం చామన్నారు.విచారణలో నిందితుడు శంకర్ తన సహచరులు షేకర్, శ్రీనివాస్, సంజీవ్, సాయిలతో కలిసి కర్ణాటక రాష్ట్రంలోని భద్రా వతి నుండి వివిధ రాష్ట్రాల కు వెళ్లి అనేక చోరీలకు పా ల్పడినట్లు ఒప్పుకున్నాడు. గత నెల 22-06-2026న భ ద్రావతి నుండి నాగ్పూర్ మీ దుగా చంద్రపూర్ చేరుకుని అక్కడ ఒక మోటార్ సైకిల్ దొంగిలించిన అనంతరం చం ద్రపూర్ పట్టణంలోని ఒక కార్ అద్దాలు పగులగొట్టి బ్యా గ్లో ఉన్న రూ.25,000 నగ దును అపహరించిన ట్లు తె లిపాడు.అనంతరం ఆది లాబాద్ పట్టణానికి చేరుకుని ఐడీబీఐ బ్యాంక్ వద్ద నగదు డ్రా చేసిన వ్యక్తిని వెంబ డించి నేతాజీ చౌక్ సమీ పంలోని మసీదు వద్ద పార్క్ చేసిన ఆక్టివా డిక్కీ పగుల గొట్టి రూ.3 లక్షల నగదును అపహరించి పరారైనట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. అపహరించిన నగదులో తన వాటాగా వచ్చిన మొత్తంలో మిగిలిన రూ.1,80,000 న గదును పోలీసులు స్వాధీ నం చేసుకున్నారు. దర్యా ప్తులో నిందితుడు తెలంగా ణ రాష్ట్రంలోని హైదరాబాద్ (చార్మినార్, లుంబినీ పార్క్, జేబీఎస్, రైల్వే స్టేషన్), వ రంగల్, నిజామాబాద్, భైంసా, కరీంనగర్, అదిలాబాద్, ఆంధ్రప్రదే శ్లోని విజయ వాడ, విశాఖపట్నం, మహారాష్ట్రలోని చంద్రపూర్, ఔరం గాబాద్, నాసిక్, పండరకవా డ, కర్ణాటకలోని బెంగళూరు, బళ్లారి, రాయచూర్ తదితర ప్రాంతాల్లో ఇదే తర హాలో బ్యాంకుల



వద్ద రక్కీ నిర్వహించి స్కూటీ డిక్కీ లు, కార్ల అద్దాలు పగుల గొ ట్టి లక్షల రూపాయల నగదు అపహరించినట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన నగదు ను సహచరులతో సమానంగా పంచుకుని వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేసినట్లు వెల్లడించాడు.పరారీలో ఉన్న మిగతా నిందితుల కో సం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయని ఎస్పీ తెలిపారు. అంతరాష్ట్ర స్థాయిలో నమోదై న ఇతర కేసులకు సంబంధించి ఆయా రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని తదుపరి దర్యాప్తు కొనసాగిస్తు న్నా మన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ మాట్లాడుతూ, బ్యాంకుల నుండి నగదు డ్రాచేసిన అనంత రం నగదును వాహనాల డిక్కీలలో లేదా కార్లలో ఉంచి నిర్లక్ష్యంగా వెళ్లవద్దని, అపరిచిత వ్యక్తులు వెంబడిస్తున్నట్లు అను మానం కలిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్-100 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

**అరెస్ట్ చేసిన నిందితుడు**

శంకర్ ఏ శంకరప్ప, తండ్రి లక్ష్మణ్, వయస్సు 43 సం వత్సరాలు, వృత్తి: హమా నివాసం: 4 రైట్ సైడ్, కువెంపు నగర్, హో సమనే, భద్రావతి, శివమొగ్గ జిల్లా, కర్ణాటక.

**పరారీలో ఉన్న నిందితులు**

షేకర్ (ఆదిలాబాద్ కేసులో నిందితుడు),శ్రీనివాస్ (ఇత ర కేసులలో నిందితులు)

సంజీవ్ (ఇతర కేసులలో నిందితులు)సాయి (ఇతర కేసులలో నిందితులు)

**స్వాధీనం చేసుకున్న ఆస్తి**

రూ.1,80,000 నగదు, ఒక సెల్ ఫోన్. కేసును ఛేదించి నిందితు డి ని అరెస్ట్ చేసి, స్వాధీనం చే పట్టిన నగదును రికవరీ చేసిన దర్యాప్తు అధికారులను, పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, వ న్టౌన్ సిఐ బి సునీల్ కుమా ర్, ఎస్సై నాగనాథ్, సంజ య్, సైబర్ క్రైమ్ ఎస్ఐ గోపికృష్ణ, సిబ్బంది రమేష్, త్రిశూల్, హనుమంతు తదిత రులు పాల్గొన్నారు.

## గురుభక్తి అంకిత భావం గల మహనీయులు ఏకలవ్యుడు

**ఘనంగా జయంతి ఉత్సవం**

**సంఘ నాయకులు లోకిని రాము వెల్లడి**

**ఖానాపూర్ జూలై 25 (ప్రజా జ్యోతి )** గురుభక్తికి అంకితభావానికి ఆదర్శంగా నిలిచి మానసికంగా ద్రోణాచారిని గురువుగా భావించి ఏకైక వీలుకారుడుగా శిష్యులుగా ఏకలవ్య జయంతిని నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఎరుకల సంఘం నాయకులు లోకిని రాము ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈయన జయంతిని ప్రతి ఏటా ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశి రోజున నిర్వహిస్తామని తెలిపినారు. మహాభారత కాలం నాటి గొప్ప విలుకాడు ఏకలవ్యుడని గురుదక్షిణగా తన కుడి బొటనవేలు కోసిచ్చి గురుభక్తిని చాటుకునీ చరిత్రలో నిలిచిన తన



గురుభక్తిని చాటుకోవడం గర్వకారణమన్నారు ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం నాయకులు గర్క గంగ నర్సయ్య కండ్లీ మంజు,గర్క పెద్ద గంగారం, జెట్టి సురేందర్, లోనికి మహేష్,గర్క చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థుల నిరసన కు మద్దతు తెలిపిన కంది శ్రీ నివాస రెడ్డి



సంఘీభావం తెలిపిన రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్ట్ పట్ల నిరసన
తన క్యాంపు కార్యాలయ ఆవరణలో పెద్ద ఎత్తున శ్రేణులతో ఆందోళన
మోదీకి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించిన శ్రేణులు
ర్యాలీ నిర్వహించి రోడ్డు పై బైఠాయింపు
కంది శ్రీనివాస రెడ్డితో పాటు పలువురు నాయకుల అరెస్ట్

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 25, (ప్రజా జ్యోతి)** ఢిల్లీలో విద్యార్థుల నిరసన కు సంఘీభావంగా ప్రధాని మోదీ నివాసం ఎదుట శాంతియుత నిరసన తెలిపిన కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్ట్ అప్రజా స్వామికమని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయ ఆవర ణలో పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి న ల్ల కండువాలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలతో హోరెత్తించారు. నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖా మంత్రి ధ ర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చే యాలని కంది శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశారు. పేపర్ లీ కేజీ వల్ల 20 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైంది న్నారు. కేంద్ర విద్యాశాఖా మంత్రి నిర్లక్ష్యం వలన లీకేజీ




ఘటన తో దేశ వ్యాప్తంగా విద్యార్థులు ఆవేదనతో ఆత్మ హత్యలు చేసుకున్నారని వారి కుటుంబాలకు కేంద్రం కోటి రూపాయల పరిహారాన్ని అందించి న్యాయం చేయాలని కోరారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు యువతపై లాఠీ చార్జి చేయడం, భాష్పవాయువు ప్రయోగించడం దారుణమన్నారు. ఘటనకు వ్యతిరే కంగా దేశ వ్యాప్తంగా ఇంత పెద్ద ఎత్తున నిరసనలు కొన సాగుతు న్నా ప్రధాని మంత్రి మోదీ నియంతలా వ్యవహ రిస్తున్నారని మండి పడ్డారు. ఘటనకు బాధ్యులపై చర్యలకు వెను కాడుతున్నారన్నారు. లీకేజీ బాధ్యులపై తక్షణ మే చర్యలు చేపట్టాలని డి మాండ్ చేశారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చే సేవరకు తమ పోరాటం ఆగదన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం పై వ్యతిరేక నినాదాలతో క్యాంపు కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి రోడ్డు పై బైఠాయించిన శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. కంది శ్రీనివాస రెడ్డితో పాటు పలువురు నాయకు లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు జిల్లా లీగల్ సెల్ చైర్మన్ మం గేష్,జిల్లా మైనారిటీ సెల్ చై ర్మన్ షాహిద్ అలీ, నాయ కులు ముడుపు దామోదర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, భోజారె డ్డి , మునిగెల నర్సింగ్ బండారి సతీష్ కోలా నర్సింలు, గుడిపల్లి నగేష్ శాంతన్ రావు నాగర్కర్ శంకర్, అల్చెట్టి నాగన్న,కౌన్సిలర్ మహ బూబ్, బూర్ల శంకర య్య, షబానా, సోనియా మంథని, కుదురుపాక సురే ష్, జమున, ఎంఏ షకీల్, దే రాకృష్ణారెడ్డి, ఖలీం రామన్న, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీ బాధిత విద్యార్థులకు కొవ్వొత్తుల ర్యాలీతో ఘన నివాళి

**సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమం**

**మంచిర్యాల, 25, జూలై (ప్రజాజ్యోతి):**నీట్ పేపర్ లీకేజీ ఘటనల నేపథ్యంలో ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, యువజనులు శాంతియుతంగా చేపట్టిన ఉద్యమం ప్రజాస్వామ్య పోరాటానికి నిదర్శనమని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని అణచివేయడానికి లాఠీచార్జ్, టియర్ గ్యాస్, వాటర్ క్యానన్లు, రబ్బర్ బుల్లెట్లను ఉపయోగించినా విద్యార్థులు వెనకడుగు వేయలేదని, చివరకు కేంద్ర ప్రభుత్వం మంత్రి రాజీనామా చేసే పరిస్థితి రావడం దేశ విద్యార్థులు, యువత సాధించిన ప్రజాస్వామ్య విజయమని అభిప్రాయపడ్డారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున పరిహారం చెల్లించాలని, ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులు, యువజనులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, నిరసనల సందర్భంగా అతిగా వ్యవహరించిన



పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలని, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువజనులు ఐక్యంగా పోరాడితే పరిష్కారం కాని సమస్య ఏదీ లేదని ఈ ఉద్యమం నిరూపించిందన్నారు. ఈ ర్యాలీలో "నీట్ పేపర్ లీకేజీ బాధిత విద్యార్థులకు జోహార్లు", "దేశవ్యాప్తంగా పోరాడిన విద్యార్థులకు జై", "భారత రాజ్యాంగం వర్ధిల్లాలి", "పోరాడితే పోయేది బానిస సంకెళ్లుతప్ప మరేమీ కాదు" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, కార్యదర్శులు ఏ. రాజేశం, రాజిరెడ్డి, జి. లక్ష్మణ్, నాయకులు శ్రీనివాస్, పోషన్న, బాపు, సత్యనారాయణ, బి. మల్లయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముగింపులో "జై తెలంగాణ" నినాదాలు చేశారు.

## నీట్ పేపర్ లీక్ మృతులకు సంతాపంగా క్యాండిల్ ర్యాలీ



**సోనాల, జూలై 25 (ప్రజాజ్యోతి ):**జాతీయ అర్హత పరీక్ష నీట్ పేపర్ లీక్ అవడం వల్ల ఎందరో మంది చనిపోవడం జరిగింది. దానికి నిరసనగా కోవత్తుల తో సోనాల మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల శాఖ పక్షాన ర్యాలీ నిర్వహించబడింది. అదేవిధంగా చనిపోయిన విద్యార్థులకు రెండు నిమిషాల మౌనం పాటించి వారి కుటుంబాలకు భగవంతుడు శాంతి కలగాలని కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాజుల పోతున్న మార్కెట్ డైరెక్టర్లు జంగాల భోజన్న, మునేశ్వర్ సోమన్న, సీనియర్ నాయకులు కసిరే పోతన్న, భాషెట్టి సుదర్శన్, భోరిగాపు రాజారాం, అమృత్ పాటిల్, కదార్ల శ్రీనివాస్ చంద్రకాంత్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీక్, విద్యార్థులపై లాఠీఛార్జీకి నిరసనగా కాంగ్రెస్ పార్టీ కొవ్వొత్తుల ర్యాలీ



**మంచిర్యాల, 24, జూలై (ప్రజా జ్యోతి):** ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు నీట్ పేపర్ లీక్ ఘటనతో పాటు ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జీని నిరసిస్తూ మంచిర్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ల ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్క్ నుంచి అంబేద్కర్ చౌరస్తా (ఐబీ) వరకు భారీ ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ఘటనలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఢిల్లీలో తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై లాఠీఛార్జీ చేయడం అత్యంత దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలో పారదర్శకతను కాపాడాలని, విద్యార్థుల హక్కులను రక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల నరేష్, మేయర్ దర్ని మధుకర్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు పూదరి తిరుపతి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీడిత వర్గాలకు అండగా ఉంటే ప్రతిపక్షాలు ఓర్వడం లేదు.

--ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు





**లక్షెట్టిపేట,జులై 25(ప్రజాజ్యోతి):** సమాజములోని పీడిత వర్గాలకు అండగా ఉంటే ప్రతిపక్షాలు ఓర్వడం లేదని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతుల కష్టాలు తీర్చేందుకు 4 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చేపడుతున్నట్లు వివరించారు. దండేపల్లి మండలంలోనే ఇప్పటి వరకు రూ. 500 కోట్లకు పైగా పలు రకాల పనులు జరుగుతున్నాయని, సీఎం, డిప్యూటీ సీఎం నియోజకవర్గాలకు ధీటుగా అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతుంటే మాపై కొందరు అసత్య ఆరోపణలు చేయడం వారి విజ్ఞతను సూచిస్తుందన్నారు. కొందరు నాయకులు ఇతర వర్గాల్లోకి వెళ్లిపోయినంత మాత్రాన మాకు జరిగే నష్టమేమి లేదని ధీమా వ్యక్తం చేశారు. ఓపిక, సంయమనం వున్నవారికి మాత్రమే న్యాయం జరుగుతుందని, కష్టపడిన ప్రతి కార్యకర్తను తాను మర్చిపోనని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నేను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తామంటే నవ్విన వారికి, ఇప్పుడు చేతల్లో నిర్మించి చూపిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే కు కూరగాయల మార్కెట్, ఆసుపత్రికి తేడా తెలియదని ఎద్దేవా చేశారు. కరకట్ట నిర్మాణంతో మంచిర్యాల ప్రజల కష్టాలను దూరం చేస్తున్నామన్నారు. లక్షెట్టిపేట జూనియర్ కళాశాల అడ్మిషన్స్ లో, ఆసుపత్రి రోగుల సేవలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచాయని తెలిపారు. వర్షాలు పడకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని, ముందుచూపుతో ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ నాయకులు తమ జేబులో నుంచి కేంద్ర నిధులు ఇవ్వడం లేదని, రాజ్యాంగం ప్రకారమే రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇస్తున్నారని తెలిపారు. మోదీ ప్రభుత్వం నాడు రైతుల ధర్నా, నేడు యువత తిరుగుబాటుతో ఎలా తోక ముడిచిందో ప్రజలు చూస్తున్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. అంతకు ముందు ఎమ్మెల్యే, స్థానిక నాయకుల సమక్షంలో లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా అక్కల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ గా చాతరాజు రాజేష్ లతో పాటు డైరెక్టర్స్ ను జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు పలువురు నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ పదవిని భర్తీ చేయకుండా దండేపల్లి,లక్షెట్టిపేట మండలాల నాయకులకు అన్యాయం చేశారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, లక్షెట్టిపేట మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి-నర్సయ్య, వైస్ చైర్ పర్సన్ మోత్కూరి రాజేశ్వరి వెంకటస్వామి, జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్,సీనియర్ నాయకులు నాగభూషణం, పూర్ణ చందర్ రావు, త్రిమూర్తులు, పింగళి రమేష్,ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు రామగిరి బానేష్,పలు గ్రామాల సర్పంచ్ లు, కౌన్సిలర్లు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో కొనసాగిన నీట్ ఆందోళనలు






**జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**

**ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలి**

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయం**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 25, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో నీట్ ఆందోళనలు శనివారం కూడా కొనసాగాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రకటించ డంతో కొంత మేర శాంతిం చారు. రాజీనామా ప్రకటన వెలువడే వరకు ఆదిలాబాద్ జిల్లాలో ఆందోళన పరం పర కొనసాగింది. నీట్ దోషులను కఠినంగా శిక్షించాలని దీనికి నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, నీట్ లీకేజీ పట్ల ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ తో ఆందోళనలు కొనసాగించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగాయి. ఏఐసిసి అధ్యక్షులు మల్లి ఖార్జున ఖర్గే పిలుపుతో టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ ఆదేశాలతో శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం నిర్వ హించారు. డీసీసీ డా నరేష్ జాదవ్ ఆదేశాల మేరకు ఆ దిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నీట్ వి ద్యార్థులకు మద్దతుగా కొ వ్వొత్తుల ర్యాలీ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు శాంతియుతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం మనం సాధించిన విజయం సామాన్యమైనది కాదు అని, నీట్ పేపర్ లీక్ కుంభకోణంపై, కేంద్ర ప్రభు త్వ అవినీతిపై విద్యార్థులు చేసిన అలుపెరగని ఉద్య మానికి తలొగ్గి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయక తప్పలేదని, ఇది ముమ్మాటికీ విద్యార్థి లోకం కాంగ్రెస్ నాయకులు సాధిం చిన చారిత్రక విజయం అని అన్నారు. కానీ ఈ విజయం వెనుక ఎంతో విషాదం ఉందని ఈ బీజేపీ ప్రభుత్వం చేతగానితనం వల్ల, పేపర్ లీకేజీల వల్ల తమ డాక్టర్ కలలు కల్లలయ్యాయని, మన స్ఫాపంతో ప్రాణాలు తీసుకున్న విద్యార్థుల ఆత్మలకు శాంతి చేకూరాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వ హించామని, అమరులైన ఆ విద్యార్థులకు కాంగ్రెస్ నా యకులు కన్నీటి నివాళులు తెలిపారు. ఈ అహంకార ప్రభుత్వం ఇన్ని రోజులు వి ద్యార్థుల గొంతు నొక్కాలని చూసిందని, న్యాయం కోసం శాంతియుతంగా రోడ్డెక్కిన పిల్లలపై దారుణంగా లాఠీ చార్జ్ చేసిందని అంతటితో ఆగక, పేదల పక్షాన నిలబడాల్సిన డాక్టర్లు అవ్వాలను కున్న బిడ్డలను 'దేశద్రోహులు' అని, 'తీవ్రవాదులు' అని ముద్ర వేసింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున, మా నాయకుడు రాహుల్ గాంధీ తర పున మేము కేంద్ర ప్రభు త్వాన్ని ప్రధాని మోడీని మా విద్యార్థుల రక్తం చిందించి నందుకు, వారి ఉద్యమాన్ని తీవ్రవాదంతో పోల్చినందుకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ దేశ యువత కు బహిరంగ క్షమాపణ చె ప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పక్షాన కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు పోరాడు తుందని, విద్యార్థులకు ఏ క ష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని అమరులైన విద్యార్థుల కు టుంబాలకు పూర్తి న్యాయం జరిగే వరకు విద్యార్థులకు అండగా ఉంటాం అని అ న్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, చి ల్కూరి లక్ష్మా రెడ్డి, ఆదిలా బాద్ మార్కెట్ కమిటీ చైర్మ న్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మ న్ అల్లూరి సంజీవ రెడ్డి, బోథ్ మార్కెట్ కమిటీ చైర్మ న్, మల్లెపూల సత్య నారా యణ, మాజీ డీసీసీ సాజీద్ ఖాన్, మున్సిపల్ చైర్ పర్స న్ బండారి అనూష సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా, ఆదిలాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జ గిరి సంజయ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, మాధవ్ పటేల్, గిమ్మ దీపక్,మాజీ డిటిడి బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్, జి ల్లా కోశాధికారి హిమాభిషేక్ రెడ్డి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గొలి సంజీవ్ కుమా ర్,బండి దేవ దాచారి,అక్తర్ అలీ, ఎన్ ఎస్ యు ఐరాష్ట్ర జనరల్ సెక్రటరీ శాంతన్ రా వు, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగా చైర్మన్ షాహిద్ అలీ, సేవాదళ్ జిల్లా అధ్య క్షులు మోతిరాం, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ షేక్ నాహిద్,కపిల్ జిల్లా కాంగ్రెస్ సెక్రటరీలు సిరాజు ద్దీన్ న్, మందాకిని,సంగీత, ఆదిలాబాద్ రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ యాదవ్, మహిళా కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు కౌన్సిలర్లు, వార్డ్ కమిటీ ప్రెసిడెంట్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమం, సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేయాలి

**శ్రీరాంపూర్ ఏరియా బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు**

**నూతన ఎస్.ఓ. టు జి.ఎం. కృష్ణ ప్రసాద్‌కు అసోసియేషన్ శుభాకాంక్షలు**



**మంచిర్యాల, 25, జులై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీ పై వచ్చి నూతనంగా ఎస్.ఓ. టు జి.ఎం.గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ ప్రసాద్‌ను శ్రీరాంపూర్ ఏరియా బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంక్షేమం, బీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంస్థ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సానుకూలంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి మారుతి, బద్రి బుచ్చయ్య, సహాయ కార్యదర్శి చంద్ర మోహన్, జాయింట్ సెక్రటరీ రఘురాం (ఎస్.ఈ.), సభ్యులు తిరుపతి, సాంబయ్య, ఫిట్ సెక్రటరీలు వినోద్, మనోజ్, మదన్, నరేష్, రాజ్‌కుమార్ తదితర బీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కృష్ణ ప్రసాద్ విధులు విజయవంతంగా నిర్వహిస్తూ ఉద్యోగుల సంక్షేమం, సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# వాతావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ

గ్రామాన్ని సంపూర్ణ హరిత గ్రామంగా తిరిగిద్దాలని సంకల్పం తో కార్యక్రమానికి ప్రజల విశేష స్పందన

ప్రకృతిని కాపాడితేనే మనుగడ సాధ్యం అని సందేశంతో వన మహోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా చేపట్టిన:

గ్రామ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొట్రాంగే మేంఘు:

**జూలై 25,సిర్పూర్(టి) నియోజకవర్గ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీమాసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని సరెండి గ్రామపంచాయ తీలో వన మహోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించిన గ్రామ పటేల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్రంగే మెంగాజీ మంగాజిలింగాజి అనంతరం వారు మాట్లాడుతూ.ప్రకృతిని కాపాడితేనే మనుగడ సాధ్యమనే సందేశంతో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, వాతావరణ సమతుల్యత పరిరక్షణ లక్ష్యంగా గ్రామంలోని ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేశారు. గ్రామాన్ని సంపూర్ణ హరిత గ్రామంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేష స్పందన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొట్రాంగే మేంఘజి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటికి నీరు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రకృతిని కాపాడటం అంటే మన జీవితాన్ని, మన పిల్లల భవిష్యత్తును కాపాడటమే. ప్రతి కుటుంబం తమకు అందిన ఆరు మొక్కలను తప్పనిసరిగా నాటి వాటిని పిల్లల్లా సంరక్షించాలి. మొక్కలు నాటడం ఒకరోజు కార్యక్రమం మాత్రమే కాకుండా, వాటిని పెంచడం జీవితాంతం కొనసాగాల్సిన బాధ్యత" అని అన్నారు. ఇటీవల కాలంలో పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల తగ్గుదల వంటి సమస్యలు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతి గ్రామం పచ్చదనం వైపు అడుగులు వేయడం అత్యవసరమని అన్నారు. మొక్కలు మనిషికి ప్రాణవాయువును అందించడమే కాకుండా వర్షపాతం పెరగడానికి, ఉష్ణోగ్రతలను నియంత్రించడానికి, భూసారాన్ని కాపాడడానికి, పక్షులు, జీవరాశు లకు ఆశ్రయంగా నిలవడానికి ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..

**ఈరోజు మీరు నాటే మొక్క రేపు పెద్ద వృక్షంగా**

ఎదిగి వేలాది మందికి నీడను, స్వచ్ఛమైన గాలిని అందిస్తుంది. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను దత్తత తీసుకుని దాని ఎదుగుదలను పర్యవేక్షించాలి. పర్యావరణ పరిరక్షణపై చిన్నప్పటి నుంచే అవగాహన పెంపొందితేనే భావితరాలకు మంచి భవిష్యత్తు అందించగలుగుతాం" అని సూచించారు. గ్రామంలోని మహిళలు, యువత, రైతులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొని



మొక్కలు నాటారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, పాఠశాలలు, ఖాళీ స్థలాలు, నివాస ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రతి ఇంటికి పంపిణీ చేసిన ఆరు మొక్కలను ఇంటి ఆవరణలో లేదా అందుబాటులో ఉన్న స్థలంలో నాటి వాటికి క్రమం తప్పకుండా నీరు పోయాలని గ్రామస్థులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. పచ్చదనం పెంపు కోసం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని, ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామం మరింత అందంగా మారుతుందని తెలిపారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు.వన మహోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ప్రత్యేక ప్రచారం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వనరులను సంరక్షించడం, చెట్లను నరకకుండా కాపాడటం, ప్రతి కుటుంబం ప్రతి ఏడాది కొత్త మొక్కలు నాటడం వంటి అంశాలపై గ్రామ ప్రజలకు సూచనలు చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, యువత, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వన మహోత్సవాన్ని విజయవంతం చేశారు. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కార్యదర్శి, సర్పంచ్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్(టి)రేంజ్ పరిధిలోని దుబ్బ గూడా ప్లాంటేషన్ సందర్శించిన (డిఎఫ్ఓ)బాలమణి

**పోడు వ్యవసాయం పేరుతో ధ్వంసం చేయబడ్డ అటవీ భూమిలో మొక్కలు పెంచడం ద్వారా**

**భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావర ణాన్ని అందించవచ్చు:**

**అడవులు మానవ మనుగడకు దోహద పడతాయి జిల్లా అటవీ అధికారి బాలమణి:**

**జూలై 25, సిర్పూర్(టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలం లో అకస్మికంగా పర్య టించిన డి.ఎఫ్.ఓ బాలమణి, రేంజ్ పరిధిలోని దుబ్బగూడా గ్రామంలో ఉన్న ప్లాంటేషన్ డీఎఫ్ఓ తో పాటు ఎఫ్.డి.ఓ, డా. అప్పయ్య, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్, సెక్షన్ అధికారి మోహన్ రావుతో కలిసి సందర్శించారు. అనంతరం జిల్లా అటవీ



అధికారి (డీఎఫ్ఓ) బాలమణి మాట్లాడుతూ మానవ మనుగడకు అడవులు కీలకమని అన్నారు. పోడు వ్యవసాయం పేరుతో ధ్వంసం చేయబడ్డ అటవీ భూమిని, తిరిగి స్వాధీనం చేసుకుని మొక్కలు పెంచడం ద్వారా భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించిన వాళ్ళం అవుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్వో తో పాటు ఎఫ్డివో డా.అప్పయ్య, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు మరియు వాచర్లు పాల్గొన్నారు.

## మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి



**మంచిర్యాల,25,జులై ( ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ నార్కోటిక్ టీమ్/టాస్క్‌ఫోర్స్ బృందం శనివారం విశ్వసనీయ సమాచారం మేరకు మంచిర్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేములపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై దాడి చేపట్టింది.ఈ దాడిలో నగదును పందెంగా పెట్టి మూడుముక్కల పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి 52 పేకముక్కలు, రూ.1,02, 000 నగదు, 6 మొబైల్ ఫోన్లు,4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.తదుపరి చట్టపరమైన చర్యల కోసం నిందితులను, స్వాధీనం చేసుకున్న వస్తువులతో పాటు మంచిర్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

## కెరమెరి మండల అధ్యక్షుడిగా మహమ్మద్ సుజాయిత్ ఖాన్ నియామకం

**డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క చేతుల మీదుగా నియామక పత్రం అందజేత**



**కెరమెరి, జూలై 25 ప్రజా జ్యోతి** కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కాంగ్రెస్ పార్టీకి కొత్త నాయకత్వం లభించింది. విద్యవంతునితో పాటు క్రమ శిక్షణ గల యువకుడు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న మహమ్మద్ సుజాయిత్ ఖాన్‌ను కాంగ్రెస్ పార్టీ కెరమెరి మండల అధ్యక్షుడిగా నియమించింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శనివారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ నియామకం ద్వారా కాంగ్రెస్ పార్టీ యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలనే సంకల్పాన్ని మరోసారి చాటుకుంది. ప్రజల సమస్యలను అవగాహన చేసుకుని సమర్థవంతంగా పరిష్కార మార్గాలను అన్వేషించే విద్యావంతులైన నాయకత్వానికి పార్టీ అధిష్ఠానం ప్రాధాన్యత ఇస్తోందని నాయకులు పేర్కొన్నారు. అనంతరం నూతన మండల అధ్యక్షుడు మహమ్మద్ సుజాయిత్ ఖాన్ మాట్లాడుతూ తనపై పార్టీ అధిష్ఠానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని కెరమెరి మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని యువతను పార్టీ వైపు ఆకర్షించేలా ప్రత్యేక కార్యాచరణ చేపడతానని వెల్లడించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు సుజాయిత్ ఖాన్‌కు అభినందనలు తెలియజేస్తూ ఆయన నాయకత్వంలో కెరమెరి మండల కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీటలు వారిన బంబారా సీసీ రోడ్డు నేడు పగుళ్లు లోతైన చీలికలతో ప్రమాద కరదుస్థితి

**లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ రహదారి నాణ్యత పై అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**అధికారులకు ఎన్నో ఫిర్యాదులు చేస్తున్న ప్పటికీ స్పందన కరువు:**

**తాత్కాలిక మరమ్మతులు కూడా చేయలేకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజల విమర్శ:**

**ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్న గ్రామస్తులు:**

**జూలై 25 సిర్పూర్ టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబారా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన సీసీ రహదారి ప్రస్తుతం అధ్వాన్న స్థితికి చేరుకుని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ రహదారి నేడు భారీ పగుళ్లు, లోతైన చీలికలతో ప్రమాదకరంగా మారింది. రోడ్డు మధ్యలో మీటర్ల మేర పొడవుగా ఏర్పడిన చీలికలు చూస్తుంటే ఎప్పుడు పూర్తిగా కుంగిపోతుందోనన్న భయం ప్రతి ఒక్కరిలో నెలకొంది. ఒకప్పుడు గ్రామ అభివృద్ధికి ప్రతీకగా నిలిచిన ఈ సీసీ రోడ్డు నేడు నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు పగుళ్లు పెరుగుతుండగా సంబంధిత అధికారులు మాత్రం కనీస పరిశీలన కూడా చేయడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామానికి జీవనాడి రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించాలన్నా, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లాలన్నా, ఉద్యోగులు, వ్యాపారులు మండల కేంద్రానికి చేరుకోవాలన్నా ఈ రహదారినే ఉపయోగిస్తున్నారు. అలాగే గ్రామానికి వచ్చే అత్యవసర సేవలైన అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు, ప్రభుత్వ శాఖల వాహనాలు కూడా ఇదే మార్గంలో ప్రయాణిస్తుంటాయి. అయితే ప్రస్తుతం రోడ్డు పరిస్థితి కారణంగా ప్రతి ప్రయాణం ప్రమాదాలతో కూడుకున్నదిగా మారింది. ద్విచక్ర వాహనదారులు పగుళ్లను తప్పించుకునే క్రమంలో ఎదురుగా వచ్చే వాహనాలకు దగ్గరగా వెళ్లాల్సి వస్తోందని, దీంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు.

**వర్షాలతో మరింత దిగజారుతున్న పరిస్థితి**

ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డు మధ్యలో ఏర్పడిన పగుళ్లలోకి నీరు చేరుతోంది. దీంతో రోడ్డు అడుగుభాగంలోని మట్టి కొట్టుకుపోయి, పునాది బలహీనపడుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నగా ప్రారంభమైన పగుళ్లు ఇప్పుడు పెద్ద చీలికలుగా మారాయి. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో రహదారి పూర్తిగా కుంగిపోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

**రాత్రివేళల్లో మరింత ప్రమాదం**

రాత్రి సమయంలో ఈ రహదారిపై ప్రయాణించడం అత్యంత ప్రమాదకరంగా మారింది. సరైన వీధి దీపాలు లేకపోవడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు పగుళ్లను గుర్తించలేక ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా వర్షాల సమయంలో రోడ్డు మీద నీరు నిలవడంతో చీలికలు కనిపించక ప్రమాదం మరింత పెరుగుతోంది. విద్యార్థులు, రైతులు, వృద్ధులే ఎక్కువగా ఇబ్బందులు ప్రతిరోజూ ఈ రహదారిపై పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు, వైద్యం కోసం మండల కేంద్రానికి వెళ్లే వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పిల్లలు సైకిళ్లపై ప్రయాణించే సమయంలో చీలికల్లో చక్రాలు ఇరుక్కుపోయే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

**నాణ్యతపై అనుమానాలు**

రోడ్డు నిర్మాణం జరిగిన కొద్ది కాలానికే ఇలాంటి భారీ పగుళ్లు ఎలా ఏర్పడ్డాయనే ప్రశ్నలు గ్రామ ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించారా? సాంకేతిక నిబంధనల ప్రకారం పనులు జరిగాయా? లేక నాసిరకం సామగ్రి ఉపయోగించారా? అనే అంశాలపై సంబంధిత శాఖలు విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




**ఫిర్యాదులు చేసినా స్పందన లేదు**

ఈ సమస్యపై పలుమార్లు గ్రామపంచాయతీ, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు కనిపించడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులు కూడా చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు విమర్శిస్తున్నారు. ప్రమాదం జరిగాక స్పందిస్తారా? ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిని పరిశీలించి తక్షణ మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని వారు సూచిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసి సురక్షితంగా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

**గ్రామ ప్రజల డిమాండ్లు**

రోడ్డు పరిస్థితిపై వెంటనే సాంకేతిక నిపుణులతో పరిశీలన చేపట్టాలి. భారీ పగుళ్లను తాత్కాలికంగా పూడ్చి ప్రమాదాన్ని నివారించాలి. అవసరమైతే పూర్తిస్థాయిలో రహదారిని పునర్నిర్మించాలి. రాత్రివేళల్లో ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలి.నిర్మాణ నాణ్యతపై విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆవేదన అభివృద్ధి పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఇప్పటికే నిర్మించిన రహదారులను సకాలంలో సంరక్షించకపోతే ప్రజాధనం వృథా అవుతుంది. బంబారా గ్రామ సీసీ రోడ్డు పరిస్థితి అందుకు నిదర్శనం. అధికారులు ఇకనైనా స్పందించి ప్రజల ప్రాణాలను కాపాడాలి. ప్రమాదం జరిగాక పరామర్శలు కాకుండా, ముందే చర్యలు తీసుకోవాలి" అని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రభుత్వ ప్రథమ బాధ్యత. బంబారా గ్రామ సీసీ రోడ్డు మరమ్మతులకు తక్షణ చర్యలు తీసుకుని, ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని స్థానికులు జిల్లా యంత్రాంగాన్ని వేడుకుంటున్నారు.

## బీఆర్ఎస్ డబుల్ బెడ్ రూమ్...

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో సొంతింటి కోసం దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న పేద, దిగువ మధ్యతరగతి ప్రజలను మరోసారి రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా స్కెచ్ వేసింది. నగర నడిబొడ్డున ఇందిరమ్మ టవర్స్ పేరుతో రూ. 40 నుంచి రూ. 60 లక్షల విలువైన ఫ్లాట్లను కేవలం రూ. 6 లక్షలకే ఇస్తామంటూ సరికొత్త సెంటిమెంట్ రగిలిస్తోంది. రూ. 5 లక్షల సబ్సిడీ, రిజర్వేషన్ల శాతం, మీ-సేవ దరఖాస్తులు అంటూ సుదీర్ఘమైన నిబంధనల జాబితాను ప్రకటిస్తూ.. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఈ స్కీమ్ తెరపైకి తెచ్చారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.గతంలో కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి, లక్షలాది మంది నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఓట్ల పండగ ముగిశాక పేదలను నగరానికి 30-40 కిలోమీటర్ల దూరంలో నిర్మించిన అరకొర ఇళ్లకు పరిమితం చేసింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే కేసీఆర్ ఫార్ములా ను కాస్త రూపుమార్చి అమలు చేస్తోందనే విమర్శలు వస్తున్నాయి. ఉచితం అని చెప్పకుండా.. రూ. 6 లక్షల భాగస్వామ్యం పేరుతో ప్రజల నుంచి ఆశలు రేకెత్తించి, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికి ఈ దరఖాస్తుల హంగామా అని ఎక్కువ మంది నమ్ముతున్నారు.ప్రస్తుతం తొలి విడతగా 16 నియోజకవర్గాల్లో ఈ ఇందిరమ్మ టవర్స్ కడతామని చెబుతున్న ప్రభుత్వం, అసలు ఇళ్లకు సరిపడా భూములు ఎక్కడ ఉన్నాయో స్పష్టం చేయడం లేదు. పార్టీ చేస్తున్న విమర్శలను విష ప్రచారం అని కొట్టిపారేస్తున్న కాంగ్రెస్ నేతలు, గత ప్రభుత్వం చేసిన పాత తప్పులనే మళ్లీ పునరావృతం చేస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. మీ-సేవ కేంద్రాలు, వాట్సాప్ నంబర్లు ఇచ్చి దరఖాస్తులు తీసుకోగానే సరిపోదని, అసలు ఇళ్లు ఎప్పటికి పూర్తవుతాయో చెప్పకుండా ఓటర్లను భ్రమల్లో ఉంచడమే కాంగ్రెస్ వ్యూహమన్న విమర్శలు ఉన్నాయి.గతంలో చూపించిన డబుల్ బెడ్‌రూమ్ డ్రీమ్ ఎలాగైతే ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకున్నారో ఇప్పుడు ఇందిరమ్మ టవర్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తరహా పథకాన్ని అమలు చేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పేదవాడికి నిజంగా ఇల్లు అందుతుందా లేదా అన్నది పక్కనబెడితే.. గ్రేటర్ ఎన్నికల వేళ ఈ ఇందిరమ్మ ఇళ్ల ప్రకటన మాత్రం హైదరాబాద్ రాజకీయాల్లో మరోసారి తీవ్ర కలకలం రేపుతోంది. కానీ ఇప్పటికీ కేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు చాలా వరకూ పంపిణీ కాలేదు. కొన్నింటిలో పనులు పెండింగ్ లో ఉన్నాయి.

## ప్రతి నీటి చుక్కను సంరక్షించుకోవడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత:

**ఉస్మానియా విశ్వవిద్యాలయం సైఫాబాద్ సైన్స్ కళాశాలలో వర్షపు నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం**

హైదరాబాద్‌లో భూగర్భ జలాలను పరిరక్షించడం, వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (జలమండలి) ఆధ్వర్యంలో నిర్వహించిన వర్షపు నీటి సంరక్షణ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఇంజెక్షన్ పాయింట్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్, హార్వెస్టింగ్ బోర్‌వెల్స్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం "ప్రతి నీటి చుక్కను సంరక్షించుకుందాం ? పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే నినాదంతో మొక్కలు నాటి, వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాలను కాపాడేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సైఫాబాద్ సైన్స్ కళాశాల విద్యాబోధనతో పాటు వర్షపు నీటి సంరక్షణలో ఆదర్శంగా నిలుస్తూ సమాజానికి మార్గదర్శకత్వం వహించడం అభినందనీయమన్నారు. నేటి పరిస్థితుల్లో ప్రతి వ్యవస్థ నీటిపైనే ఆధారపడి ఉందని, కురిసే వర్షపు నీటిని డ్రైనేజీల ద్వారా వృథాగా కాలువల్లోకి వెళ్లనివ్వకుండా భూగర్భ జలాల్లోకి ఇంకేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో రాతి నిర్మాణాలు, సిమెంట్ రోడ్ల విస్తరణ కారణంగా వర్షపు నీరు సహజంగా భూమిలోకి ఇంకే పరిస్థితి